క్లుప్తంగా

తప్పులు లేకుండా వివరాలు సేకరించాలి

మున్సిపల్ కమిషనర్ వాణి



తుక్కుగూడలో సర్వేను పరిశీలిస్తున్న కమిషనర్ వాణి

తుక్కుగూడ: ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద చేపట్టే సర్వేలో అధికారులు తప్పులు లేకుండా వివరాలను సేకరించాలని మున్సిపల్ కమిషనర్ ఏ.వాణి సూచించారు. గురువారం పుర కేంద్రంలోని మున్సిపల్ సిబ్బంది చేపడుతున్న సర్వేను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ సర్వే ద్వారా నిరుపేదలు, అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ సర్వే ఈనెల 25వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. సర్వేకు వచ్చిన అధికారులకు ప్రజలు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కే.మల్లేశ్, వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాటం చేయాలి

బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీరాములుయాదవ్



శ్రీరాములును సత్కరిస్తున్న నూతన అధ్యక్షులు భిక్షపతిచారి, ముఖేశ్

మీర్‌పేట: ప్రజా సమస్యలపై పోరాటం చేయడంతో పాటు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ పిలుపునిచ్చారు. బీజేపీ మీర్‌పేట–1, 2 అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన పసునూరి భిక్షపతిచారి, ముఖేశ్‌లు గురువారం శ్రీరాములును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల విజయానికి కలసికట్టుగా పనిచేయాలని ఈ సందర్భంగా శ్రీరాములు సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కీసర హరినాథ్‌రెడ్డి, నాయకులు శ్యాంసుందర్, తులసి వెంకటేశ్, కాశీరాం యాదవ్, జగన్ తదితరులు ఉన్నారు.

పార్టీ బలోపేతానికి కృషిచేస్తా

బీజేపీ మండల అధ్యక్షుడు అనంత్‌రెడ్డి

చేవెళ్ల/మొయినాబాద్: బీజేపీ చేవెళ్ల మండల అధ్యక్షుడిగా ఎంపికైన అత్తెల్లి అనంత్‌రెడ్డి గురువారం ప లువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలను కలిశా రు. మెదక్ ఎంపీ రఘునందన్‌రావు, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కంజర్ల ప్రకాశ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జాల ప్రేమేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు తదితరులను మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీని బలోపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. గ్రామాల్లో పార్టీని విస్తరించేందుకు కృషి చేయాలని, నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేస్తూ ముందుకెళ్లాలని పార్టీ నేతలు ఆయనకు సూచించారు. కార్యక్రమంలో నాయ కులు శర్వలింగం, పాండురంగారెడ్డి, మాణిక్యరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, చంద్రశేఖర్, శ్రీనివాస్, శంకర్, శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, విజయసింహారెడ్డి, బాల్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, మచ్చేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

నేడు ఉచిత వైద్య, రక్తదాన శిబిరం

కేశంపేట: మండల పరిధిలోని లేమామిడి గ్రామంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరంతో పాటు మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు గ్రామ మాజీ సర్పంచ్ శ్రీశైలంగౌడ్ తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో ఉచిత వైద్య శిబిరం, లయన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్లు వారి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. ఈ శిబిరాన్ని లేమామిడి గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

గురుకుల ప్రవేశాలకు విస్తృత ప్రచారం

కొందుర్గు: గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాల కోసం సిబ్బంది విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. కొందుర్గులో గురువారం ఇంగ్లిష్ జూనియర్ లెక్చరర్ పరిమళ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రమేశ్‌కుమార్ గురుకుల ప్రవేశ పరీక్షలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం గురుకులాల్లో నాణ్యమైన విద్యాబోధనతో పాటు భోజన వసతి కల్పిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రాజేశ్‌పటేల్, నాయకులు మానయ్య, కావలి యాదయ్య పాల్గొన్నారు.

వరిసాగు.. జాగ్రత్తలు



దామర్లపల్లిలో వరినాట్లు వేస్తున్న మహిళలు

జనవరి నెల చివరి వరకు నాట్లు వేసుకోవచ్చు

- నీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలి
- మండల వ్యవసాయాధికారి వెంకటేశం



షాబాద్: యాసంగిలో జనవరి నెలవరకు వరినాట్లు వేయొచ్చు. అయితే కొందరు రైతులు డిసెంబర్ 15 నుంచే నాట్లు వేసుకొని మార్చి చివరివరకు పంట చేతికి వచ్చేలా చూసుకుంటారు. ఇలా చేయడంతో పంట చివరి వరకు నీటి ఎద్దడి ఉండకుండా ఉంటుంది. కానీ కొందరు రైతులు ఖరీఫ్‌లో పంట ఆలస్యంగా చేతికి రావడంతో వరినాట్లు వేసే రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను షాబాద్ వ్యవసాయాధికారి వెంకటేశం వివరించారు.

వ్యవసాధికారి సూచనలు..

- నారు తీసే వారం రోజుల ముందుగా ఒక ఎకరం నారుమడికి 3జీ గుళికలు 1కిలో చల్లాలి.
- రెండు, లేదా మూడు కాకుండా ఎక్కువగా 4 నుంచి 6 మొలకలు ఉండేలా నారును నాటాలి.
- సకాలంలో వేసే వరి పంట కన్నా, లేటుగా వేసే పంటలో అడుగు మందులు ఎక్కువగా వేయాలి. యూరియాను నాలుగు దఫాలుగా వేయాలి.
- జింకు సల్ఫేట్ ఎకరానికి 20 కిలోలు తప్పకుండా వేయాలి.
- పొలం వేసేటప్పుడు మొక్కల సంఖ్య ఎక్కువగా వచ్చేట్లుగా దగ్గర దగ్గర వేయాలి.
- వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా సస్యరక్షణ చర్యలను చేపట్టాలి.
- పొలంలో ప్రతీ 2 మీటర్లకు కాలిబాట ఏర్పాటు చేసుకోవాలి.
- నీము కోటెడ్ యూరియా చల్లుకుంటే పైరు త్వరగా ఏపుగా పెరుగుతుంది.
- ఆలస్యంగా వరినాట్లు వేసే రైతులు 15–20 రోజుల కాల వ్యవధి ఆదా కావాలంటే డ్రమ్‌సీడర్‌తో విత్తుకోవాలి.



మహేశ్వరంలో భూ రికార్డులను పరిశీలిస్తున్న తహసీల్దార్, ఆర్‌ఐ స్వర్ణకుమారి

యోగ్యతలేని భూములకు రైతుభరోసా రాదు

- తహసీల్దార్ సైదులు

మహేశ్వరం: సాగుకు యోగ్యత లేని భూములను గుర్తించి రైతు భరోసా పథకం నుంచి తొలగిస్తామని తహసీల్దార్ సైదులు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని మహేశ్వరం, సిరిగిరిపురం, దిల్‌వార్‌గూడ, అమీర్‌పేట్, చిన్న తూప్ర గ్రామాల్లో రైతు భరోసా లబ్ధిదారుల ఎంపికకు సాగుకు యోగ్యతలేని భూముల వివరాలను సేకరించేందుకు రెవెన్యూ, వ్యవసాయ, పంచాయతీ కార్యదర్శులతో కలిసి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాగుకు యోగ్యత లేని భూములకు రైతు భరోసా దక్కదన్నారు. ప్రధానంగా రాళ్లు, రప్పలు, గుట్టలు, రోడ్ల నిర్మాణంలో కోల్పోయిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, నాలా కన్వర్షన్ అయిన భూములు, రియల్ ఎస్టేట్ వెంచర్లు చేసిన భూములు, కుంటలలో ఉన్న భూములకు రైతు భరోసా వర్తించదన్నారు. సాగు యోగ్యతలేని భూములను గుర్తించేందుకు రెవెన్యూ, ఇతర శాఖల అధికారులతో ఫీల్డ్ సర్వే నిర్వహించి రైతు భరోసా పథకం నుంచి తొలగిస్తున్నామని తెలిపారు. అంతకుముందు గ్రామాల్లో పలు భూములు, రికార్డులను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ స్వర్ణకుమారి, పావని, సీనియర్ అసిస్టెంట్ ప్రేమ్‌కుమార్, వ్యవసాయ శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడలు ముఖ్యమే

- ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌రెడ్డి



షాద్‌నగర్: విజేత జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే

షాద్‌నగర్: యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఫరూఖ్ నగర్ మండలం కొంగగూడ గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌సీబీ, గుజరాత్ జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఆర్‌సీబీ జట్టు విజయం సాధించింది. అనంతరం నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారన్నారు. యువత క్రీడల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని సూచించారు. అదేవిధంగా యువత ఆన్‌లైన్ బెట్టింగులకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.ఈ సందర్భంగా విజేత జట్టుకు ట్రోఫీని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్‌నాయక్, అంజయ్‌కుమార్,పాపయ్య,రవినాయక్, పాండునాయక్, శివాచారి, రాజు నాయక్,వేణు,రఘు,రమేశ్, శ్రీను పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

కేశంపేట: క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తొమ్మిదిరేకుల గ్రామంలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన జట్లకు గురువారం బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ గెలుపొందిన జట్లకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు పల్లె నర్సింగ్‌రావు, యాదయ్య, బాలరాజ్‌గౌడ్, కోటేశ్వర్, ఆంజనేయులు, భూపాల్‌రెడ్డి, రాంరెడ్డి, శేఖర్‌పంతులు, నాగిళ్ల వెంకట్, పురుషోత్తంగౌడ్, ప్రేమ్‌గౌడ్, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జంగారెడ్డి



విజేతలకు బహుమతి, షీల్డ్‌ను అందజేస్తున్న నాయకులు

మహేశ్వరం: క్రీడలు ఆడడంతో శారీరక దారుఢ్యం, మానసిక ప్రశాంతత పెంపొందుతుందని కందుకూరు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బొక్క జంగారెడ్డి పేర్కొన్నారు. గురువారం కందుకూరు గ్రామంలో గత పది రోజుల నిర్వహిస్తున్న ప్రీమియర్ క్రికెట్ లీగ్(కేపీఎల్–6) పోటీలు ముగిశాయి. పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు ఆయన నగదు బహుమతి, షీల్డ్ కప్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణా ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించేందుకు ఈ పోటీలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి వారిని ప్రోత్సహిస్తామన్నారు. పోటీల్లో గెలుపొందిన విన్నర్ జట్టుకు రూ.25వేల నగదు, షీల్డ్, రన్నర్ జట్టుకు రూ.15వేల నగదు బహుమతి, షీల్డ్‌ను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు సరికొండ పాండు, సురసాని వీరారెడ్డి, ప్రశాంత్‌కుమార్, పాముల కృష్ణ, గాదే కుమార్, జగదీశ్, సుపర్ కృష్ణారెడ్డి, సరికొండ జగన్, అజీజ్, శ్రీనివాస్, ఉదయ్, రాజశేఖర్, శేఖర్, ప్రశాంత్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

హామీల పేరుతో మోసం



చేవెళ్ల/మొయినాబాద్: మాట్లాడుతున్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

- మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

చేవెళ్ల/మొయినాబాద్: ఎన్నికల ముందు అడ్డగోలు హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు పట్నం అవినాశ్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ కృష్ణారెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి దేశమొళ్ల ఆంజనేయులుతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలు అంటూ ఇచ్చిన హామీని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వాటిలో ఏ ఒక్క గ్యారంటీని పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని విమర్శించారు. రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో జరగలేదని, ఏ గ్రామంలో కూడా 30 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. రైతు భరోసా ఏడాదికి రూ.15వేలు ఇస్తామని చెప్పి ఇప్పుడు రూ.12వేలే ఇస్తామని మాట మార్చారన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా రైతు భరోసా ఇవ్వడంలేదని విమర్శించారు. కేసీఆర్ హయాంలో రైతులకు అన్ని విధాలుగా న్యాయం జరిగిందన్నారు. రైతుల పక్షాన బీఆర్‌ఎస్ పోరాటం చేస్తుందని, అందులో భాగంగా శుక్రవారం షాబాద్‌లో రైతు ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. రైతు ధర్నాలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొంటారని.. రైతులంతా పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో నాయకులు శ్రీధర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, మాధవరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ పర్యటనను విజయవంతం చేద్దాం

షాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించే రైతు ధర్నా కార్యక్రమానికి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతున్నట్లు తెలిపారు. షాబాద్‌లోని అంబేడ్కర్ చౌరస్తాలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు పట్నం అవినాశ్‌రెడ్డితో కలిసి రైతు ధర్నా సభ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. షాబాద్‌లో కేటీఆర్ పాల్గొనే రైతు ధర్నాను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులకు సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగ్‌రావు, నాయకులు వెంకటయ్య, రాజేందర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీరాంరెడ్డి, రమేశ్, రాంచంద్రారెడ్డి, ఆరీఫ్, ముక్రమ్‌ఖాన్ తదితరులు ఉన్నారు.

అర్హుల గుర్తింపునకు గ్రామసభలు

ఎంపీడీఓ అరుంధతి



పెంజర్లలో సర్వే చేపడుతున్న ఎంపీడీఓ, తహసీల్దార్

కొత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల అర్హుల గుర్తింపునకు ఈ నెల 24, 25వ తేదీల్లో అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో అరుంధతి తెలిపారు. ఇందులో భాగంగా ఆమె గురువారం తహసీల్దార్ రవీందర్‌రెడ్డితో కలిసి మండలంలోని పెంజర్ల గ్రామంలో క్షేత్ర స్థాయి ఇంటింటి సర్వే చేపట్టారు. ప్రజా పాలనలో భాగంగా అయా పథకాల కోసం ఇప్పటికే లబ్ధిదారులు చేసుకున్న దరఖాస్తులను ఈ నెల 16 నుంచి 20వ తేదీవరకు క్షేత్ర స్థాయి పరిశీలన, అర్హుల జాబితాను తయారు చేయనున్నట్లు వివరించారు. ఈ ప్రక్రియ ముగిసిన తర్వాత ఈ నెల 21 నుంచి 24 వరకు గ్రామ సభల నిర్వహణ, ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేస్తామని పేర్కొన్నారు. పరిశీలన, గ్రామ సభలలో గుర్తించిన అర్హత కలిగిన లబ్ధిదారుల జాబితాను 25వ తేదీన ఆమోదం కోసం పంపనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 26 నుంచి పథకాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేందర్ పాల్గొన్నారు.

ఓటమి గెలుపునకు నాంది

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే

షాద్‌నగర్‌రూరల్: క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, క్రీడాకారులు ఓటమిని గెలుపునకు పునాదిగా మలుచుకోవాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ఎలికట్టలో గ్రామపెద్దల ఆధ్వర్యంలో మూడురోజులుగా ఎలికట్ట ప్రీమియర్ లీగ్(ఈపీఎల్) క్రికెట్ పోటీలను నిర్వహించారు. గురువారం బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. అనంతరం గెలపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు సాయిప్రసాద్‌యాదవ్, శ్రీశైలం, బుడ్డ నర్సింహ, నారం శ్రీపాదరెడ్డి, బెండి నరేశ్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పథకాల అమలు పారదర్శకంగా నిర్వహించాలి

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు పారదర్శకంగా నిర్వహించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. గురువారం ఫరూఖ్‌నగర్ మండల పరిదిలోని హాజిపల్లి గ్రామంలో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం అందించే సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ఖజానా అప్పుల పాలు అయినప్పటికీ పేదల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి ముందుకు సాగుతున్నారన్నారు. షాద్‌నగర్ నుంచి హాజిపల్లి మీదుగా డబుల్ రోడ్డును నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌అలీఖాన్, మాజీ ఉపసర్పంచ్ సింగారం సుదర్శన్, నాయకులు పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా పుష్పమ్మ



పుష్పమ్మకు నియామకపత్రం అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్షురాలు సునితారావు

మొయినాబాద్: మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా మొయినాబాద్ మండలానికి చెందిన ముత్యాల పుష్పమ్మ ఎన్నికయ్యారు. గురువారం నగరంలోని గాంధీభవన్‌లో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో పుష్పమ్మను జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్నారు. అనంతరం ఆమెకు రాష్ట్ర అధ్యక్షురాలు సునితారావు, జిల్లా అధ్యక్షురాలు పామెన జ్యోతి నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పుష్పమ్మ మాట్లాడుతూ.. జిల్లాలో మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు. అందరినీ సమన్వయం చేస్తూ పార్టీని బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.

అర్హులందరికీ రైతు భరోసా అందుతుంది

తహసీల్దార్ రమేశ్‌కుమార్

కొందుర్గు: అర్హులైన రైతులకు రైతు భరోసా అందుతుందని తహసీల్దార్ రమేశ్‌కుమార్ అన్నారు. గురువారం కొందుర్గులో నిర్వహించిన రైతు భరోసా సర్వేలో ఆయన పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా అందుతుందన్నారు. వ్యవసాయేతర భూములుగా మార్చి వాటికి మాత్రమే రైతు భరోసా వర్తించదన్నారు. మండల వ్యవసాయాధికారి సురేశ్‌రెడ్డి మహదేవ్‌పూర్, ఉత్తరాసిపల్లి, ముట్పూర్, రేగడిచిల్కమర్రి గ్రామాల్లో పర్యటించి భూములను పరిశీలించారు.

జిల్లేడ్ చౌదరిగూడ మండలంలో..

జిల్లేడ్ చౌదరిగూడ తహసీల్దార్ జగదీశ్వర్, ఏఓ రాజేందర్‌రెడ్డి వనంపల్లి, రావిర్యాల, పెద్దఎల్కిచర్ల గ్రామాల్లో పర్యటించి వ్యవసాయేతర భూములను పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయ యోగ్యం కాని భూముల నిర్ధారణ



మొయినాబాద్‌రూరల్: హిమాయత్‌నగర్‌లో భూములను పరిశీలిస్తున్న అధికారులు

మొయినాబాద్‌రూరల్: ప్రభుత్వ సూచన మేరకు వ్యవసాయ యోగ్యం కాని భూములను పరిశీలిస్తున్నట్లు తహసీల్దార్ గౌతమ్‌కుమార్, వ్యవసాయ అధికారి అనురాధారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని హిమయత్‌నగర్ గ్రామంలో వారు పంట భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ యోగ్యం కాని భూములు, పంటలు పండిలు పండిస్తున్న భూములను పరిశీలిస్తున్నారు. గుర్తించిన భూములను గ్రామ సభల్లో ప్రదర్శించి ఆమోదిస్తామన్నారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ సిబ్బంది, మండల వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడలు ముఖ్యమే

- ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌రెడ్డి

షాద్‌నగర్: యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఫరూఖ్ నగర్ మండలం కొంగగూడ గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌సీబీ, గుజరాత్ జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఆర్‌సీబీ జట్టు విజయం సాధించింది. అనంతరం నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారన్నారు. యువత క్రీడల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని సూచించారు. అదేవిధంగా యువత ఆన్‌లైన్ బెట్టింగులకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.ఈ సందర్భంగా విజేత జట్టుకు ట్రోఫీని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్‌నాయక్, అంజయ్‌కుమార్,పాపయ్య,రవినాయక్, పాండునాయక్, శివాచారి, రాజు నాయక్, వేణు, రఘు, రమేశ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

కేశంపేట: క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తొమ్మిదిరేకుల గ్రామంలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన జట్లకు గురువారం బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ గెలుపొందిన జట్లకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు పల్లె నర్సింగ్‌రావు, యాదయ్య, బాలరాజ్‌గౌడ్, కోటేశ్వర్, ఆంజనేయులు, భూపాల్‌రెడ్డి, రాంరెడ్డి, శేఖర్‌పంతులు, నాగిళ్ల వెంకట్, పురుషోత్తంగౌడ్, ప్రేమ్‌గౌడ్, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.



షాద్‌నగర్: విజేత జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే